క్లుప్తంగా

కుల రహిత సమాజం కోసం పోరాడుదాం



సిరికొండ: కుల రహిత సమాజం కోసం కలిసిక ట్టుగా పోరాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్ అన్నారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో సత్యశోధక్ సమాజ్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో కుల వ్యవస్థ నిచ్చెన మెట్ల లాగా ఉందని, దాన్ని నిర్మూలించినప్పుడే దేశం పురోగతి చెందుతుందన్నారు. నాయకులు నిమ్మల భూమేష్, చిన్న గంగాధర్, శివరాజ్, నడ్పి సాయన్న, కస్కగౌడ్, ఎల్లయ్య, కృష్ణ, సంజీవ్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి



ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్‌గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.బార్ ప్రతినిధులు రాజేందర్‌రెడ్డి, వసంత్ రావు, సురేష్, పిల్లి శ్రీకాంత్, ఎర్రం గణపతి, భాస్కర్, శ్రీధర్, విశ్వక్‌సేన్, ఆశ నారాయణ, భిక్షపతి శివాజీ భోస్లే, సాయన్న, జైపాల్,కవితారెడ్డి,అంజలి పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



నిజామాబాద్ టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులందరికీ షరతులు లేకుండా రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ నాయకుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. నగరంలోని అర్సపల్లిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు పంటలకు బోనస్ ఇస్తానన్న హామీ నెరవేర్చాలన్నారు. రాబోయే రబీ సీజన్‌లో రైతులకు కొత్త రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు నాయకవాడి నర్సయ్య, కృష్ణాగౌడ్, సాయిలు, గోపాల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ముగిసిన మండలస్థాయి క్రీడాపోటీలు



సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభా స్కూల్లో గత మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడాపోటీలు సోమవారం ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి తహసీల్దార్ రవీందర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఎంఈవో రాములు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాలయ్య, మోజీరం, నరహరి, మోతిలాల్, ప్రతిభా స్కూల్ చైర్మన్ సుంకం శ్రీనివాస్, కరస్పాండెంట్ హరీష్, డైరెక్టర్ గణేష్, వీడీసీ చైర్మన్ జలంధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నిజామాబాద్‌అర్బన్: ఇటీవల నిర్మల్‌లో జరిగిన కరాటే నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో జిల్లా విద్యార్థులు పాల్గొని, ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా సోమవారం డీఈవో దుర్గాప్రసాద్ తన కార్యాలయంలో సదరు విద్యార్థినులు అక్షయ, మనస్వినిని అభినందించారు.

సైబర్ నేరాలపై అవగాహన

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజినీర్ రమేష్‌లు సైబర్‌నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ రాంమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అబ్దుల్‌రఫీక్, రంగరత్నం తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌లు లేకుండానే వ్యాపారాలు

- నగరంలో వ్యాపారుల తీరు
- రెన్యువల్ చేసుకోని సగానికిపైగా మంది
- మున్సిపల్ ఆదాయానికి గండి



దుకాణదారుల వివరాలు సేకరిస్తున్న అధికారులు



నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేల సంఖ్యలో వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ప్రతీ వ్యాపారి తానుచేసే వ్యాపారానికి సంబంధించి కార్పొరేషన్ నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరి. అయితే చాలా మంది తమ వ్యాపారాలకు అనుమతులు పొందడం లేదు. కొన్ని ప్రాంతాల్లో కొన్ని రకాల వ్యాపారాలు జీరో దందా చేస్తూ ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం చెల్లించడం లేదు. చివరకు రోడ్లమీద చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారు కూడా కార్పొరేషన్‌కు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. కానీ పెద్దపెద్ద వ్యాపారాలు నిర్వహించే కొంతమంది మాత్రం తాము చేసే వ్యాపారాలకు సంబంధించి కార్పొరేషన్ అనుమతి పొందడం లేదు. దీంతో మున్సిపల్ ఆదాయానికి గండి పడుతోంది.

సుమారు 10వేల దుకాణాలు..

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 10వేల వరకు దుకాణాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిలో సగానికి పైగా దుకాణదారులు ట్రేడ్ లైసెన్సులు లేకుండానే వ్యాపారాలు జరుపుతున్నారు. అధికారుల నుంచి సంబంధిత ఫీజు చెల్లించి మాత్రమే వ్యాపారాలు నిర్వహించుకోవాలి. కానీ కార్పొరేషన్ అధికారులకు వారు అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లావాదేవీలు చేస్తున్నారు. అలాగే ఒక్కసారి అనుమతి పొందితే సంవత్సరం తర్వాత తిరిగి వాటిని రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ గతంలో అనుమతి పొందినవారు వాటిని రెన్యూవల్ చేసుకోవడం లేదు.

త్వరలో స్పెషల్ డ్రైవ్..

నగరంలో నిర్వహిస్తున్న దుకాణాలు, వ్యాపారాలు, ఇతర ట్రేడ్‌లకు సంబంధించి పూర్తి వివరాలను మున్సిపల్ రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. దీనికోసం అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ సర్వే అక్టోబర్ 15వరకు పూర్తికానుంది. తర్వాత పూర్తిస్థాయిలో నగరంలో ప్రత్యేక అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు.

లైసెన్సు ఫీజు ఇలా..

లైసెన్సు ఫీజును దుకాణం రోడ్డుకు ఎంత సమీపంలో ఉన్నదో దానిపై ఆధారపడి నిర్ణయిస్తారు.వ్యాపార సముదాయం(షాప్) 20ఫీట్ల లోపు రోడ్డులో ఉంటే స్క్వేర్ ఫీట్‌కు రూ.3, 20నుంచి 30ఫీట్ల లోపు ఉంటే స్క్వేర్ ఫీట్‌కు రూ.4. 30 ఫీట్లకంటే ఎక్కువ దూరంలో రోడ్డులో ఉంటే స్క్వేర్ ఫీట్‌కు రూ.5, చొప్పున నిర్ణయిస్తారు. పెద్ద పెద్ద షాప్‌లు, మాల్‌లు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, మల్టీప్లెక్స్‌లకు స్క్వేర్ ఫీట్‌కు రూ.6 ధర నిర్ణయిస్తారు. మున్సిపల్ శాఖకు సంబంధించి ట్రేడ్ లైసెన్సులు జీవో నెంబర్ 147 ప్రకారం రుసుము నిర్ణయిస్తున్నారు. వ్యాపారులు తమ వ్యాపారానికి సంబంధించి ముందస్తుగా మార్చి 31లోపునే రెన్యూవల్ చేసుకోవాలి. లేనిపక్షంలో జూన్ 30లోపు 25 శాతం ఫైన్‌తో రెన్యూవల్ చేసుకోవచ్చు. జూన్ 30 తర్వాత 50 శాతం ఫైన్ కట్టి రెన్యూవల్ చేసుకోవచ్చు.

చర్యలు తీసుకుంటాం..



నిజామాబాద్ నగరంలో సగానికి పైగా దుకాణదారులు ట్రేడ్ లైసెన్సు తీసుకోలేదు. ప్రతి ఒక్కరూ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి తీసుకుని వ్యాపారాలు నిర్వహించాలి. త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం. అనుమతి లేని దుకాణదారులపై చర్యలు తీసుకుంటాం. –రాజేంద్ర కుమార్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి




గుండారంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్.. నల్లవెల్లిలో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి..

నిజామాబాద్ రూరల్/ఇందల్వాయి/మోపాల్/డిచ్‌పల్లి: ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని, పంటకు రూ.500 బోనస్ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని వివిధ సొసైటీల సభ్యులు, రైతులు తీర్మానించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సోమవారం స్థానిక సొసైటీల మహాజన సభలు నిర్వహించారు. రూరల్ మండలం గుండారం సొసైటీలో నిర్వహించిన మహాజన సభలో చైర్మన్ దాసరి శ్రీధర్ మాట్లాడుతూ.. రైతులందరికి రుణమాఫీ అయ్యేలా చూస్తామన్నారు. ఇందల్వాయి మండలం నల్లవెల్లి సహకార సంఘంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీఈవో తేజాగౌడ్ మాట్లాడుతూ.. గత ఆరు నెలల కాలంలో సంఘం నిర్వహించిన ఆర్థిక లావాదేవీలు, సాధించిన పురోగతిని సభ్యులకు వివరించారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల సొసైటీ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్, బోర్గాం(పి) సొసైటీ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.డిచ్‌పల్లి సహకార సొసైటీ పరిధిలోని రైతులందరికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అంక్షలు లేకుండా అమలు చేయాలని సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్ తీర్మానం చేశారు. అలాగే ఆయా సొసైటీల సీఈవోలు సంఘం ఆదాయ, వ్యయాలను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం పలు అంశాలపై సభ్యులు, చైర్మన్లు తీర్మానం చేశారు.



ఖిల్లా డిచ్‌పల్లిలో చైర్మన్ రాంచందర్‌గౌడ్..



బోర్గాం(పి)లో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి..

విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబురాలు



సుద్దపల్లి గురుకులంలో బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థినులు

డిచ్‌పల్లి/నిజామాబాద్‌అర్బన్: డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యాపకులు, విద్యార్థినులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఏర్పాటు చేసి బతుకమ్మ ఆడిపాడారు. ప్రిన్సిపాల్ నళిని, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని అక్షర భారతి పాఠశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.



నగరంలోని అక్షర భారతి పాఠశాలలో..

ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించాలి




కేశాపూర్‌లో వృద్ధులను సన్మానిస్తున్న వీడీసీ ప్రతినిధులు.. మోపాల్‌లో మాట్లాడుతున్న రవీంద్రనాథ్ సూరి

నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించాలని రిటైర్డ్ హెచ్‌ఎం గంగాధర్ అన్నారు. మండలంలోని కేశాపూర్ గ్రామంలో వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సోమవారం వీడీసీ ఆధ్వర్యంలో 'వృద్ధుల పట్ల యువత బాధ్యత' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గంగాధర్ మాట్లాడుతూ..కన్న తల్లిదండ్రులు వృద్ధులు అయ్యాక వారి పిల్లలు అనాథ ఆశ్రమంలో చేర్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఎంపీడీవో అంజనేయులు,వీడీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మోపాల్‌లో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): సమాజంలో వృద్ధులను చిన్నచూపు చూడటం సరికాదని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక హక్కులు కల్పించిందని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ అధ్యక్షుడు రవీంద్రనాథ్ సూరి పేర్కొన్నారు. మండలకేంద్రంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్, సీనియర్ సిటిజన్ ఫోరం, గ్రామాభివృద్ధి కమిటీ సంయుక్తాధ్వర్యంలో మనోరమ ఆస్పత్రి సహకారంతో వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. సూరి మాట్లాడుతూ.. వృద్ధులను ప్రతిఒక్కరూ అర్థం చేసుకుని, వారి సంక్షేమానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, రాజాగౌడ్, మదన్మోహన్, ప్రసాద్‌రావు, జనార్దన్‌రెడ్డి, గోవర్ధన్, నవీన్‌రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

హైదరాబాద్ తరలిన బీజేపీ శ్రేణులు

సిరికొండ: మండల బీజేపీ నాయకులు సోమవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. రాష్ట్ర నేతలు ఇందిరా పార్కు వద్ద చేపట్టిన రైతు హామీల సాధన దీక్షలో పాల్గొనడానికి వారు వెళ్లారు. రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్, మహేందర్, రామస్వామి, లింబాగౌడ్, లింబాద్రి, శంకర్, ఒడ్డెన్న, ప్రభాకర్, గంగారెడ్డి, సాగర్‌రెడ్డి, గంగామురళి ఉన్నారు.

సీపీని కలిసిన ఆర్మూర్ ఏసీపీ



ఖలీల్‌వాడి: నగరంలోని సీపీ కార్యాలయంలో సోమవారం సీపీ కల్మేశ్వర్‌ను ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సీపీకి ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు.

ట్రైకార్ చైర్మన్‌కు ఘన స్వాగతం



డిచ్‌పల్లి: మండలంలోని తెయూ వద్ద సోమవారం ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు చౌహాన్ మోహన్‌నాయక్ ఘన స్వాగతం పలికారు. బెల్లయ్యనాయక్ హైదరాబాద్ నుంచి ఉత్నూర్ వెళ్తుండగా మార్గమధ్యలో తెయూ వద్ద వారు స్వాగతం పలికారు. రాథోడ్ జీవన్‌నాయక్, విఠల్‌నాయక్, తేజవత్ గంగాధర్‌నాయక్, రథోడ్ వసంత్‌రావు ఉన్నారు.

డ్రామా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో సిర్‌పూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి, ద్వితీయ విజేతగా నిలిచారు. ఈసందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు నరేష్‌రావు, శ్యామల, వందన, గాయత్రీ నీలేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సుద్దపల్లిలో..

డిచ్‌పల్లి: నగరంలోని డీఎస్ మెమోరియల్ స్పోర్ట్స్‌మీట్‌లో సీనియర్ అండర్–19 వాలీబాల్ పోటీలో సుద్దపల్లి గురుకులం విద్యార్థినులు ద్వితీయ విజేతగా నిలిచారు. ఈసందర్భంగా విద్యార్థినులను సోమవారం ప్రిన్సిపల్ నళిని, ఉపాధ్యాయినులు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత



ఇందల్వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. బాధిత కుటుంబానికి సోమవారం ప్రశాంత్ చిన్ననాటి మిత్రులు (2009–10 ఎస్సెస్సీ బ్యాచ్) రూ. 57,300 ఆర్థికసాయాన్ని అందజేశారు.

వైద్య కోర్సుల్లో 3శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



నిజామాబాద్‌నాగారం: వైద్య కోర్సుల్లో నాయీబ్రాహ్మణులకు ప్రత్యేకంగా 3శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో మిత్ర ఐకానిక్ సెలూన్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాయీ బ్రాహ్మణులకు ఎంబీబీఎస్ సీట్లల్లో ప్రత్యేక కోటా కింద కూడ రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేసారు. హనుమాండ్లు, కరిపే రవీందర్, దేశాయి గంగాధర్, దర్శనం దేవేందర్, సురేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, చంద్రమోహన్, సాయి బసవ, మహేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం బీఆర్‌ఎస్ నాయకుడు సతీష్‌రెడ్డి అమ్మమ్మ పడిగెల గంగవ్వ(110) మృతిచెందడంతో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని, పాడేమోశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, పద్మారావు, నర్సయ్య, లింగం యాదవ్, సూదం రాథోడ్, జాకీర్, మురళి, మోహన్, గిరిపటేల్, రవిగౌడ్, కాంతరావులున్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. గంగస్థాన్, కంఠేశ్వర్, న్యూ హౌజింగ్ బోర్డు, చంద్రశేఖర్ కాలనీ, బైపాస్ రోడ్డు, ఆర్మూర్ రోడ్డు, విద్యుత్ నగర్, హోటల్ లహరి ఇంటర్నేషనల్ ప్రాంతాల్లో నేడు ఉదయం 8గం. నుంచి 10గం.ల వరకు, సాయంత్రం 3గం.ల నుంచి 4గం.ల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

ఇసుక వేలంపాట

ధర్పల్లి: ధర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం (నేడు) ఉదయం 11 గంటలకు సీజ్ చేసిన ఇసుకకు వేలంపాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మాలతి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని దుబ్బాక గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 55 ట్రాక్టర్ల ఇసుక కుప్పలను ఇటీవల సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. అట్టి ఇసుక కుప్పలను వేలం వేయుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తిగల వారు వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

జెండావిష్కరణ



నిజామాబాద్ నాగారం: నగరంలోని వినాయక్‌నగర్‌లోగల మహనీయుల విగ్రహాల వద్ద సోమవారం తెలంగాణ ఎరుకల గిరిజన హక్కుల పోరాట సాధన సమితి (కుర్రు) రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయికుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణం ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్‌కు పాలకవర్గం నియమించి రూ.1000కోట్ల నిధులను మంజూరు చేయాలని కోరారు. నాయకులు గంగాధర్, హనుమ, చిన్నసాయిలు, ఎల్లయ్య, యాదగిరి, సాయిలు ఉన్నారు.

సీహెచ్‌సీ సిబ్బందికి సత్కారం



ధర్పల్లి: ధర్పల్లి సీహెచ్‌సీలో పదవీ విరమణ పొందిన ఇద్దరు ఉద్యోగులతోపాటు బదిలీపై వెళ్తున్న ఏడుగురు సిబ్బందిని సోమవారం సిబ్బంది సన్మానించారు. జిల్లా మలేరియా అధికారి తుకారం రాథోడ్, సూపరింటెండ్ శివశంకర్, సుశాంత్ రెడ్డి, వైద్యులు మౌనిక, స్వాతి పాల్గొన్నారు.

పదవీ విరమణ సన్మానం



నిజామాబాద్‌అర్బన్: కలెక్టర్ కార్యాలయ ఈ–సెక్షన్ పర్యవేక్షకుడు విజయేందర్‌రెడ్డి ఇటీవల జిల్లా రెవెన్యూ శాఖలో తహసీల్దార్ క్యాడర్‌లో పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా సోమవారం ఆయనకు కలెక్టరేట్‌లో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కార్యక్రమంలో పాల్గొని విజయేందర్‌రెడ్డిని సత్కరించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,200	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,150		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	50	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	40	60	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	50	90	కరివేపాకు	50	75
మెంతికూర	60	100	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 1.30 7.30 10.40
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం(తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

ముగిసిన మెడికల్ కళాశాల వార్షికోత్సవాలు




నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో గత వారం రోజులుగా కొనసాగుతున్న కళాశాల 11వ వార్షికోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈసందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం గతవారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, మెడల్స్, ట్రోఫీలను అందజేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమరాజ్, వైస్ ప్రిన్సిపాల్ నాగమోహన్, జలగం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.